www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 మార్చి 2024
5
తూర్పుగోదావరి

కుందులకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

హైదరాబాద్‌లో ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స చేయించుకుని స్వగ్రామం తీపర్రుకు తిరిగొచ్చిన టిడిపి యోజకవర్గం సీనియర్ నాయకులు కుందుల వీరవెంకట సత్య నారాయణను పలువురు టిడిపి, జనసేన నాయకులు సోమవారం పరామర్శించారు. దేవి సీ ఫుడ్స్ ఎమ్‌డి గూడపాటి వెంకట్రావు, కుమ్మర సంఘం జిల్లా ప్రెసిడెంట్ పసలపూడి భద్రయ్య, అనపర్తి వెంకటనారాయణ, జయ, గజ్జరపు శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు, ప్రత్తిపాటి ప్రసాద్, జనసేన జిల్లా కార్యదర్శి తులా చినబాబు, కాకర్ల నాని, ఆకుల నాగేశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

టిడిపి కంచుకోట నిలిచేనా?

- నిడదవోలు టిడిపిలో అయోమయం
- జనసేనకు సీటి కేటాయింపుతో కేడర్‌లో అసంతృప్తి
- పరస్పర సహకారంపై నీలినీడలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో టిడిపి కంచుకోటల్లో ఒకటైన నిడదవోలు నియోజక వర్గంలో నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. అధికార వైసిపిని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓడించటమే లక్ష్యంగా టిడిపి, జనసేన జతకట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఇటీవల ఉమ్మడి జాబితా విడుదల చేశారు. రెండో జాబితా త్వరలో విడుదల చేయనున్నట్లు సమాచారం. అయితే జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్‌ను నిడదవోలు నుంచి పోటీ చేయాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సూచించారు. కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గం సీటు ఆశించారు. అయితే ఆ స్థానం కోసం టిడిపి సీనియర్ నేత, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరితో పాటు అతని మద్దతు దారులు టిడిపి అధినేతపై ఒత్తిడితేవడంతో జనసేనకు భంగపాటు తప్పలేదు. టిడిపి స్థాపించిన నాటి నుంచి అప్పటి కొవ్వూరు నియోజక వర్గంలో భాగమైన నిడదవోలులో బలమైన పునాది ఏర్పడింది. మాజీ ఎంఎల్‌ఎ ఎండ్యాల వెంకటకృష్ణారావు (కృష్ణబాబు) పలు మార్లు ఎంఎల్‌ఎగా విజయ ఢంకా మోగించారు. 2009లో రాజశేఖరెడ్డి ప్రభావంతో రాష్ట్రమంతా కాంగ్రెస్ గెలుపొందినా ఈ నియోజక వర్గంలో మాత్రం టిడిపి అభ్యర్థి బూరుగుపల్లి శేషారావు గెలుపొందారు. 2014లోనూ మరోసారి గెలుపొంది రికార్డుల కెక్కారు. అయితే 2019లో వైసిపి అభ్యర్థి శ్రీనివాసనాయుడు రాకతో ఓటమి తప్పలేదు.

జనసేనకు కేటాయింపుతో కేడర్‌లో అసంతృప్తి

టిడిపి-జనసేన రెండో జాబితాలో నిడదవోలు అభ్యర్థిని ప్రకటించే అవకాశాలున్నాయి. అయితే జాబితా విడుదలకు ముందే నిడదవోలు నియోజక వర్గం జనసేనకు కేటాయించినట్లు వస్తున్న వార్తలు టిడిపి కేడర్‌లో అసంతృప్తిని రగిల్చాయి. ఈ ప్రాంతంలో టిడిపి టికెట్ కోసం మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు, టిడిపి సీనియర్ నేత కందుల సత్యనారాయణ పోటీపడుతున్నారు. బూరుగు పల్లి శేషారావుకు రెండు సార్లు గెలిచిన అనుభవంతో పాటు ఓ ప్రముఖ విద్యా సంస్థల అధినేత కావడంతో నియోజక వర్గలో పట్టు ఉంది. అయితే కుందుల సత్యనారాయణకు స్థానికంగా పట్టు ఉండటంతో టికెట్ ఆశిస్తున్నారు. అధినేత ఎవరికి టికెట్ ఇచ్చినా గెలుపు ఖాయమనే అభిప్రాయం టిడిపి కేడర్‌లో వ్యక్తమవుతోంది. అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి టిడిపి విజయావకాశాలను దగ్గర చేస్తుందని ఆశిస్తున్నారు. అయితే ఈ ఇరువరికీ కాకుండా జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్‌కు కేటాయించడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గత మూడు ఎన్నికల్లోపోటా పోటీగా

అధికార వైసిపిని అధికారాన్ని దూరం చేయటమే లక్ష్యంగా ఏర్పడి పొత్తు ఉమ్మడి అభ్యర్థిని విజయం వరిస్తుందా..? లేక అసంతృప్తుల నేపథ్యంలో అధికార పార్టీ అభ్యర్థికి పరిస్థితులకు అనుకూలంగా మారుతుందా అనే సందేహం టిడిపి కేడర్‌ను వెంటాడుతోంది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జి.శ్రీనివాసనాయుడుపై టిడిపి అభ్యర్థి బూరుగుపల్లి శేషారావు 5,766 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా జి.శ్రీనివాసనాయుడు పోటీ చేయగా 75,232 ఓట్లు సాధించారు. అయితే 6,359 ఓట్ల మెజారిటీతో టిడిపి అభ్యర్థి బూరుగుపల్లి శేషారావు 81,591 ఓట్లు సాధించడంతో రెండో సారి గెలిచి రికార్డుల కెక్కారు. 2019 ఎన్నికల్లో తిరిగి ఈ ఇరువురే ప్రత్యర్థులుగా పోటీ పడ్డారు. వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన జి.శ్రీనివాసనాయుడు 21,688 ఓట్ల మెజారిటీతో గెలుపొంది. తేదేపా-జనసేన అభ్యర్థులు పరస్పర సహకారం లేకుంటే మరోసారి అధికార పార్టీకి కలిసొచ్చే పరిస్థితులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నాయి. అయితే తేదేపా-జనసేన అధినేతలు నిడదవోలు నియోజక వర్గం గెలుపునకు ఎటువంటి తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఆయాలు

వేతనాల కోసం ఆయాల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లు(ఆయాలకు) వేతనాలు వెంటనే చెల్లించాలని. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు లోవ, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్ మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం కంటిన్జెంట్ వర్కర్లు (ఆయాలకు) 2023 ఏప్రిల్ నుంచి నేటి వరకు 10 నెలలుగా వేతనాలు రాలేదన్నారు. ఏడాది పాటు వేతనం లేకుండా ఆయాల కుటుంబాలు ఎలా జీవించాలని ప్రశ్నించారు. విద్యాశాఖ, మున్సిపల్ శాఖ సమన్వయ లోపంతో , వేతనలు చెల్లించకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 6న మున్సిపల్ ఆయాల వేతనాలు మున్సిపాలిటీ నుంచే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం జిఒ ఇచ్చిందన్నారు. అయినా నేటి వరకు మున్సిపల్ కార్యాలయం నుంచి స్కూల్ హెచ్ఎంలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. దీంతో ఫిబ్రవరి నెల వేతనం సైతం బిల్లు చేసేందుకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిరస్కరిస్తున్నారన్నారు. 30 ఏళ్ల పైబడి చేస్తున్నా వారికి నెలకు రూ.4వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్కూల్లో పనిచేస్తున్నా పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్ అనే పేరుతో డిజిగ్నేషన్ ఉందని, దానిని ఫుల్ టైం వర్కర్‌గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్స్ యూనియన్ అధ్యక్షులు వై.ఝాన్సీ, నాయకులు శాంతి, సత్యవతి, ప్రభావతి, ఆయాలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్పందనకు 163 అర్జీలు

ప్రజా శక్తి -రాజమహేంద్రవరం

కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 163 అర్జీలు వచ్చాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపరాఉ. జెసి ఎన్.తేజ్‌భరత్‌తో కలిసి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఒక్క అర్జినీ పరిష్కరిస్తామన్నారు. ఈ డిఆర్ఒ జి.నరసింహులు, పర్యటన శాఖ ఆర్‌డి వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పి.సువర్ణ, ఎం.భానుప్రకాష్, జిల్లా అధికారులు డాక్టర్ ఎస్‌జిటి.సత్యగోవింద్, డి.బాలశంకర్రావు, జి.పరుశురాం, ఎన్ సత్యనారాయణ, ఎస్.మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు

ప్రజాశక్తి-గోకవరం

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగుల సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ అన్నారు. సోమవారం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.వసంత ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎటువంటి రిమార్కులు లేకుండా పాద దర్శకంగా పనిచేసిన ఎంపిడిఒ వసంత సేవలు మరువబోమన్నారు. అనంతరం ఎంపిడిఒను ఎంపిపి శ్రీవల్లి, జడ్‌పిటిసి శ్రీరంగ దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, సొసైటీ చైర్మన్ దాసరి చిన్నబాబు, సుంకర రమణ, తోలేటి రాంప్రసాద్, నరాలశెట్టి నరసయ్య, ఇఒపిఆర్‌డి రాజేశ్వరరావు గోకవరం సెక్రటరీ టి.శ్రీనివాస్, ఎపిఒ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ దంపతులను సత్కరిస్తున్న ఎంపిపి, జడ్‌పిటిసి సభ్యులు

సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని సుభద్రపాలేనికి చెందిన జుమ్మల పావనికుమారికి మంజూరైనల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును హోం మంత్రి తానేటి వనిత సోమవారం అందించారు. నల్లజర్లలో అల్లాడి రామకృష్ణ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ చెక్కును అందించారు. జుమ్మల పావని కుమారి భర్త ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు. వీరికి ఏడాది, మూడేళ్ల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆపదలో ఉన్న పేదలకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయ నిధి అభయహస్తం అందిస్తూ వారికి కొండంత అండగా జగనన్న ప్రభుత్వం నిలుస్తోందన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి, పిల్లల భవిష్యత్‌కు అండగా నిలుస్తానని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుభద్రపాలెం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఇటీవల మాతృ వియోగానికి గురైన చివటం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త గుత్తికొండ శ్రీనివాస్‌ను నిడదవోలు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు సోమవారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి గుత్తికొండ దుర్గ(80) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె భర్త సోమరాజు, శ్రీనివాస్, అతని సోదరుడు పోలరాజు ఇతర కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొఠారు సత్యనారాయణ, రాజమండ్రి శివ, రాజమండ్రి సత్యనారాయణ, నందం వీర్రాజు, కోలా గణపతి, గంటిన గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలు చేసే వారికే మద్దతు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పాత పెన్షన్ విధానం(ఒపిఎస్)ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన వారికే వచ్చే ఎన్నికల్లో ఉద్యోగుల, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం యుటిఎఫ్ హోమ్‌లో సోమవారం యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం ఈ మేరకు తీర్మానించింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు పాత పెన్షన్ అమలు చేస్తామని హామీ ఇచ్చాయన్నారు. మిగిలిన పార్టీలూ దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.అరుణకుమారి మాట్లాడుతూ రాజకీయ నాయకుల భవిష్యత్తును నిర్ణయించేది మాత్రం ఓటేనని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకని ఆయా పార్టీలు పింఛను విధానంపై స్పష్టత ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ ఒపిఎస్‌ను పునరుద్ధరిస్తామని గత ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైసిపి, అధికారంలోకొచ్చిన తరువాత జిపిఎస్ పేరుతో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 12వ పిఆర్‌సి నివేదిక వచ్చేలోపు రాష్ట్రంలోని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పిఆర్‌సిలో జరిగిన నష్టాన్ని పూడ్చాలని తెలిపారు. డిఎస్‌సి 2024 నోటిఫికేషన్‌లో పెట్టిన అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయకపోతే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఐ.రాంబాబు, బిఎం.విజయగౌరి, కోశాధికారి ఇవిఎస్‌ఆర్.ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శ్రీమణి కె.రమేష్‌బాబు, వివి.రమణ, దయానిధి, మనోజ్‌కుమార్, కెవిఎస్.ప్రకాష్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఐడి కెడి.రాజేశ్వరి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక విభాగం ఎడిటర్ చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

నిరసనకు దిగిన మహిళలకు సర్ది చెబుతున్న నాయకులు

మంత్రి వనితకు నిరసన సెగ

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో హోం మంత్రి తానేటి వనితకు నిరసన సెగ తగిలింది. స్థానిక అల్లాడ గోపాలరావు మంగాయమ్మ కళ్యాణ మండపంలో సోమవారం ఇళ్ల పట్టాల పంపిణీని చేపట్టారు. కొంత మందికి ఇళ్ల పట్టాలు రాకపోవడంతో మంత్రి నిలదీశారు. ఎన్నికల ముందు ఆన్‌లైన్ ద్వారా వేలిముద్రలు తీసుకుని ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని మహిళలు తెలిపారు, కొంత మంది నాయకులు వాటిని వెంటనే వెనక్కి తీసుకుని తరువాత ఇస్తామని తెలిపారన్నారు. అలా తీసుకున్న వారిలో 54 మందికి పట్టాలు లేవని మహిళలు తెలిపారు. మహిళలంతా మంత్రి ఎదుట ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. నాయకులు కల్పించుకుని వారికి సర్ధిచెప్పి కూర్చోబెట్టారు. ప్రస్తుతం ఇచ్చిన పట్టాలన్నీ తప్పులు తడకలుగా ఉన్నాయని, భర్త స్థానంలో వేరొక వ్యక్తి ఫోటోను ముద్రించి పట్టాలు అందించడంతో మహిళలు నిరసన తెలిపారు. స్పందించిన మంత్రి గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని, తాను గెలుపొందిన తర్వాత అందరికీ న్యాయం చేస్తానని తెలిపారు. మరోసారి తము మోసపోవడానికి సిద్ధంగా లేమంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నగరంలో సిఆర్‌పిఎఫ్ జవాన్ల కవాతు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నగరంలో సోమవారం కంబాల చెరువు నుంచి లాలాచెరువు వరకూ సిఆర్‌పిఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. ఈ కవాతులో కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి జగదీష్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఎన్నికల ఏర్పాట్ల ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఓటర్ల నమోదు, అవగాహన కల్పించడం, ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ, వివిధ బృందాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వంటి కార్యచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడటంతో పోలీసింగ్ చాలా ముఖ్యమన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని బలగాలు జిల్లాకి రానున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో కవాతు నిర్వహిస్తామన్నారు. ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి పి.అనిల్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి ఎల్.చెంచిరెడ్డి, డిఎస్‌పి డి.ప్రభాకర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ సూరి అప్పారావు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కవాతులో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి తదితరులు

ఐఎఫ్‌బి ప్యానల్ ద్వారా ప్రవీణ్‌ప్రకాష్ ఎపిసోడ్‌ను తిలకిస్తున్న డిప్యూటీ డిఇఒ

సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి

ప్రజాశక్తి-కడియం

ఉపాధ్యాయులు, విద్యార్థులు తప్పనిసరిగా సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉప విద్యాశాఖాధికారి ఇవివిఎన్ఎస్ఎస్‌బిఎల్.నారాయణ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. 8, 9 తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న ట్యాబ్స్‌ను, ఐఎఫ్‌బి ప్యానల్స్, పాల్ ల్యాబ్ పనిగంటలు, రిజిస్టర్లను పరశీలించార. పలు సూచనలు చేశారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్-15 ఎపిసోడ్‌ను ఐఎఫ్‌బి ప్యానల్ ద్వారా విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఆరో తరగతి విద్యార్థులను టోఫెల్ నిమిత్తం దత్తత చేసుకున్న వివరాలను హెచ్ఎం టి.సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఇఒ మణికుమార్, స్కిల్ టీచర్ ఎ.పవిత్ర ఉన్నారు.

కార్టూ'నిజం'



రు .4.21 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం, అర్బన్ ప్రాంతంలోని రూ.4.21 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం, అర్బన్ ప్రాంతంలో ఉన్న డివిజన్లలో సమస్యలను ఆర్ఎంసి కమిషనర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారు స్పందించి నిధులు మంజూరు చేశారన్నారు. ఈ మేరకు పనులను ప్రారంభించామని మంత్రి తెలిపారు. రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన నెలా 15 రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచి ఎన్నికైన శాసనసభ్యులు అభివృద్ధిని విస్మరించారన్నారు. కనీసం పర్యటించిన దాఖలాలు కూడా లేవని స్థానికంగా ఉన్న ప్రజలు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. తాము దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రూ.19 లక్షలతో 17వ డివిజన్‌లోని ఐఒసిఎల్ బాంబే కాలనీలో సిసి ఫ్లోరింగ్ పనులు, రూ.21 లక్షలతో పార్కు అభివృద్ధి పనులు, రూ.20 లక్షలతో శంభునగర్‌లో సిసి డ్రెయినేజీ నిర్మాణం, రూ.19 లక్షలతో అంబికానగర్‌లో పార్క్ అభివృద్ధి, రూ.10 లక్షలతో 17వ వార్డులో పార్కు అభివృద్ధి పనులు, రూ.20లక్షలతో బొగ్గులదిబ్బ పార్కు అభివద్ధి పనులు, రూ.10లక్షలతో 18వ డివిజన్ రైల్వే స్టేషన్ రోడ్డు, కొండావారి వీధిలోని మెయిన్ డ్రెయినేజీ స్లాబ్ పనులు, రూ.16లక్షలతో 20వ డివిజన్‌లోని తహశీల్దార్ కార్యాలయం నుంచి ఫ్రీడమ్ ఫైటర్స్ పార్క్ వరకు నిర్మించనున్న సీసీ డ్రెయినేజీ పనులు, రూ.10 లక్షలతో 21వ డివిజన్ లో పెద్దాడవారి వీధిలో సిసి డ్రెయినేజీ నిర్మాణ పనులు, రూ.9.90లక్షలతో 26వ డివిజన్‌లో స్టేడియం రోడ్‌లో ఎంఎస గ్రిల్స్ స్లాబ్, సిసి డ్రెయినేజీ మరమ్మతులు పనులు, రూ.8.45 లక్షలతో 27వ డివిజన్ కృష్ణారావుపేటలోని అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు, రూ.9.70 లక్షలతో 28వ డివిజన్‌లో శారద ఐస్ ఫ్యాక్టరీ రహదారి అభివృద్ధి, మరమ్మతు పనులు, రూ.8.80 లక్షలతో 28వ డివిజన్‌లో కుమ్మరి వీధి రామాలయం నుంచి కడియం చర్ల వారి వీధి వరకు సిసి డ్రెయినేజీ నిర్మాణ పనులు, రూ.50 లక్షలతో 16వ డివిజన్ ఆదర్శనగర్ నుంచి 13,17,19,23,24 రహదారుల అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారి నిర్మాణ పనులు, రూ. 40 లక్షలతో బొమ్మూరు టిడ్కో గృహాలు అనుసంధానం చేస్తూ సిసి రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, నగరపాలక సంస్థ కార్పొరేషన్ ఎస్ఇ పాండురంగారావు, డిఇ శేషగిరిరావు, స్థానిక నాయకులు చీకురుమిల్లి చిన్న, గొందేటి శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, చాపరాజు, మమతా రెడ్డి, దమ్ము ప్రసాద్, రామరాజు, ప్రకాష్ బాబు, మాజీ కార్పొరేటర్ ఎవి.రమణ, నేతల రామచంద్రరావు, సచివాలయ కన్వీనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

ఘనంగా చలమలశెట్టి పుట్టిన రోజు

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని వైనసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు బైకులపై కాకినాడ తరలి వెళ్లి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలమలశెట్టికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నేరాలు ఘోరాలు

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - కడియం

మండలంలో బుర్రిలంకలో సారా అమ్ముతున్న తీగిరెడ్డి నాగేశ్వరావును అరెస్టు చేశామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. అతని నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుని న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు. మండలంలో నాటుసారా అమ్మినా, తయారు చేసిన వారి వివరాలు తెలియజేయాలని ప్రజలకు సూచించారు,. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

గంజాయి ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ

16 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- గోకవరం

16 కేజీల గంజాయిని స్వాధీనం, ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పి జగదీష్, నార్త్ జోన్ డిఎస్పి శ్రీనివాసుల ఆదేశాల మేరకు కోరుకొండ సిఐ నాగమురళి పర్యవేక్షణలో గోకవరం ఎస్ఐ నాగరాజు సిబ్బందితో సోమవారం దాడులు నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి శివారు 8 ప్లాస్టిక్ సంచుల్లో గంజాయిని రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ఒడిశాకు చెందిన అక్షయ్ రైటా, జిబిట్ రైటా అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి 16 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలులు రూ.80వేలు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపామని ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ దాడిలో గోకవరం పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- జగ్గంపేట

జగ్గంపేట పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. గోకవరం మండలం కామరాజుపేటకు చెందిన బాలిక జగ్గంపేట మండలం జె.కొత్తూరులో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటోంది. జగ్గంపేటలోని ఓ ప్రయివేటు కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఒకటో తేదీన బాలిక అదృశ్యమైంది. దీంతో ఆమె తండ్రి జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కామరాజు పేటకు చెందిన ఇంటర్ చదువుతున్న యువకునిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో బాలిక యువకునితో వెళ్లినట్టు గుర్తించారు. అతని తల్లిదండ్రులను, విద్యార్థి స్నేహితులను విచారణ నిమిత్తం జగ్గంపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి రెండు రోజుల నుంచి విచారణ చేస్తున్నారు. అందులో ఒక విద్యార్థికి ఇంటర్ పరీక్షలు ఉండడంతో పరీక్ష రాసి తిరిగి పోలీస్ స్టేషన్‌కి రావాల్సిందిగా సూచించారు. దీనికి బాలిక తండ్రి నిరాకరించాడు. విచారణ సరిగా జరగట్లేదని మనస్థాపానికి గురైన బాలిక తండ్రి పోలీస్ స్టేషన్ వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరం మల్లాయిపాలెంలో సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెదపట్నంకు చెందిన రాయుడు దుర్గా ప్రసాద్ (19) సోమవారం మృతి చెందినట్టు నగరం ఎస్ఐ పి.సురేశ్ తెలిపారు. బైకుపై వస్తున్న దుర్గా ప్రసాద్‌ను ఆదివారం రాత్రి ఇటుకల లోడుతో వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో గాయపడ్డాడు.జ చికిత్స కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించరని తెలిపారు.

కలప అక్రమ రవాణా

ప్రజాశక్తి-నల్లజర్ల

తునికి కర్రను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి కలపను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నల్లజర్ల మండలం గంటవారిగూడెం గ్రామానికి చెందిన గంట జయరామచంద్ర అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల నుంచి ఈ కర్రను కొద్ది రోజుల క్రితం గంటవారిగూడెం గ్రామం పొలాలకు తరగించారు. అనంతరం ఆక్కడ నుంచి దాన్ని తిరిగి హైదరాబాద్ తరలించేందుకు ఓ కంటైనర్‌ను సిద్ధం చేసుకున్నారడు. కర్రలు లోడింగ్ చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, కలపను రాజమండ్రి ఆఫీసుకు తరలించనున్నట్లు ఫారెస్ట్ తెలిపారు.

పదోతరగతి విద్యార్థులు

సమయాన్ని వృథా చేయొద్దు

ప్రజాశక్తి -దేవరపల్లి

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, సోషల్ మీడియాలో గడుపుతూ సమయాన్ని వృథా చేయొద్దని భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి జివిఎన్.సత్యనారాయణ అన్నారు. దేవరపల్లి భాష్యం పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభను నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ శ్రద్ధగా చదవుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల త్యాగాలను నిరంతరం గుర్తు చేకుని ఉన్నత స్థానాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జె.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు రాహుల్, పి.పేరయ్యనాయుడు, షబానా, తదితరులు పాల్గొన్నారు.

పవన్‌ని ఓడించేది జగన్ కాదు...చంద్రబాబే

సిద్ధం సభలో కొడాలి, పేర్ని సంచలన వ్యాఖ్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్రాన్ని చేజిక్కించుకునేందుకు చంద్రబాబు రకరకాల నాటకాలు ఆడుతున్నాడని..ఆఖరికి తనతో నడిచే జనసేన పార్టీకి కూడా వెన్నుపోటు పొడవడానికి సిద్ధపడుతున్నాడని మాజీ మంత్రి, గుడివాడ ఎంఎల్ఎ కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన పవన్ కళ్యాణ్ ను ఓడించేందుకు జగన్మోహన్ రెడ్డి వ్యూహం పన్నుతున్నాడంటూ లేనిపోని ప్రచారాన్ని ఎల్లో మీడియా చేస్తోందని..కానీ పవన్‌ను ఓడించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. సోమవారం రాత్రి నగరంలోని సుబ్రహ్మణ్యం మైదానంలో సిద్ధం బహిరంగ సభ నిర్వహించారు. సభకు ఎంపీ మార్గాని భరత్ రామ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని హాజరై మాట్లాడారు. పవన్‌ను చంద్రబాబు ఓడిస్తారని, మరోవైపు తమ పార్టీకి తక్కువ సీట్లు ఇచ్చారనే అసంతృప్తితో రగిలిపోతున్న జనసైనికులు చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసి టీడీపీని, చంద్రబాబును ఓడించడం ఖాయమన్నారు. అంటే పైకి పొత్తు మిత్రులే కానీ..నిజానికి ఆ రెండు పార్టీలూ ఒకరికొకరు శత్రువులేనని..వీరిని ఓడించడానికి వైసీపీ ఎటువంటి ప్రయత్నం చేయనవసరం లేదన్నారు. మరో ముఖ్య అతిథి పేర్ని నాని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమం ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందంటే ఆ ఘనత జగన్‌దేనన్నారు. ఐదేళ్లలో పేదల బ్యాంకు ఖాతాలలో రూ.2.55 లక్షల కోట్లు జగనన్న నేరుగా బటన్ నొక్కి వేశారని, చంద్రబాబు ఎప్పుడైనా వేశాడా అని ప్రశ్నించారు. 2014 ఎన్నికలలో హామీలు గుప్పించి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాడని, తీరా అధికారంలోకి వచ్చాక ప్రజ సంక్షేమం, అభివృద్ధి గాలి కొదిలేశాడని చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బూత్ కన్వీనర్లదే కీలక పాత్ర

ప్రజాశక్తి - తాళ్లపూడి

రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు బూత్ కమిటీ కన్వీనర్లదే కీలక పాత్ర అని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. సోమవారం తాళ్లపూడిలోని సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం కోసం అనుసరించాల్సిన విధివిధానాలపై ఎంఎల్ఎ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల విధులకు వాలంటీర్లు లేకున్నప్పటికీ బూత్ కమిటీ కన్వీనర్లే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరొకసారి తెలియజేయాలన్నారు. ఓటర్లందరూ ఓటు వేసేలా చూడాలన్నారు. గత ప్రభుత్వం, నేటి వైసిపి ప్రభుత్వానికి గల తేడాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాలంటీర్ల నుంచి బూత్ కన్వీనర్లు పూర్తి సమా చారాన్ని సేకరించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం బూత్ కన్వీనర్లకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సతీమణి రాధిక, వైసిపి మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పోసిన శ్రీకృష్ణదేవరాయలు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

మార్కొండపాడులో 'గడప గడపకూ...'

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని మార్కొండపాడు గ్రామంలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం కులమతాలు, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి, నాయకులు బండి అబ్బులు, ఎం.నాగరాజు, ఎస్.సత్యనారాయణ, సుధాకర్, సర్పంచులు ముప్పిడి మహాలక్ష్మి, మట్టా వెంకట్రావు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-కడియం

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాలలలో 2024- 25 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశానికి మంగళవారం నుంచి 25 తేదీవరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఎంఇఒలు మణికుమార్, నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్ కావాల్సిన వారు సచివాలయాలు, ఎంఇఒ కార్యాలయాలు లేదా నెట్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఈ-పంట జాబితాను పరిశీలించుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఈ-పంట నమోదు చేసుకున్న రైతులు ఆర్‌బికెల వద్ద ప్రదర్శించిన జాబితాలను పరిశీలించుకోవాలని ఎఒ బి.రాజారావు తెలిపారు. మార్పులు చేర్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలన్నారు. సోమవారం భీమోలు సర్పంచ్ అన్నెపు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఒ రాజారావు మాట్లాడారు. వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఆర్‌బికెల్లో ఈ జాబితాలను ప్రదర్శించామన్నారు. తప్పులు ఉంటే సరిచేయించుకోవాలన్నారు. తుది జాబితాను 7న ప్రదర్శిస్తారని తెలిపారు.

ఘనంగా తోట రాంజీ పుట్టినరోజు

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ పుట్టిన రోజును సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైకులపై ర్యాలీగా వెళ్లి రాంజీని కలిశారు. సాలువాలు, పుష్ప గుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

చదువుతోనే భవిష్యత్తు ఉన్నతంగా మారుతుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం నగరంలోని గోదావరి బండ్ వద్ద చందా సత్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఎంపీ భరత్ చేతుల మీదుగా అందజేశారు. దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలోని ధార్మిక సంస్థ చందా సత్రం ఏటా నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యలో ప్రతిభ చూపే పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ.1,500 ఉపకార వేతనం అందిస్తుంది. దీనిలో భాగంగా ఈ సంవత్సరం 200 మంది విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలను చందా సత్రం అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. గతేడాది రూ.లక్ష అందిస్తే ఈ ఏడాది రూ.3 లక్షలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చందా సత్రం ఛైర్మన్ రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -గోకవరం


సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

మండలంలోని కొత్తపల్లి శివారు నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు సోమవారం ప్రారంభించారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలానికి ఒకే సబ్ స్టేషన్ ఉండటం వల్ల కరెంట్ కొరత ఎక్కువగా ఉండేదన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు నూతనంగా కొత్తపల్లి గ్రామంలో సబ్ స్టేషన్‌ను నిర్మించారన్నారు. ఇది అందుబాటులోకి రావడంతో విద్యుత్ సమస్యలు చాలా వరకూ తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం సచివాల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కర్రి సూరారెడ్డి, కామరాజుపేట సొసైటీ అధ్యక్షులు పిడుం సతీష్‌కుమార్, దేవస్థానం ఛైర్మన్ బదిరెడ్డి రాంబాబు, రౌతు జోగేశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి కృషి చేయాలి : ఎంఎల్ఎ తలారి

ప్రజాశక్తి - చాగల్లు

రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని గోపాల పురం ఎంఎల్ఎ, వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు పిలుపునిచ్చారు. చాగల్లు గ్రామంలో శ్రీకష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో సోమవారం వైసిపి మండల స్థాయి బూత్ కమిటీ సమావేశాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల గౌరవాధ్యక్షులు జుట్ట ఏడుకొండలు, ఆత్కూరి దొరయ్య, సర్పంచులు, ఎంపిటిసి, కో-ఆప్షన్ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐదుగురు వికలాంగులకు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో ఐదుగురు వికలాంగులకు డిఎంఅండ్‌హెచ్ఒ పింఛన్లను సోమవారం అందించారు. ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున సర్పంచ్ బత్తుల శ్రీనివాస్, వైసిపి నాయకులు నరేష్, బత్తుల కామరాజు, వెల్ఫేర్ అధికారి లావణ్య శివకుమారి అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంగ్లీషు పరీక్షకు 273 మంది హాజరు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు శ్రీ వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఇంటర్ ఫస్ట్‌ఇయర్ ఇంగ్లీషు పరీక్షకు 275మందికి 273 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ పావని తెలిపారు. ఇద్దరు విద్యార్థులు ఇద్దరు గైర్హాజరయ్యారన్నారు.

వైసిపి పాలనలో ఉపాధి అవకాశాలు కరువు

ప్రజాశక్తి-నల్లజర్ల

మాట్లాడుతున్న మద్దిపాటి

వైసిపి పాలనలో యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగయ్యాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఆదివారం రాత్రి నల్లజర్ల శివారులో బ్రహ్మరాజు వెంచర్‌లో ఏర్పాటుచేసిన 'యువత భవిత కోసం మన మద్దిపాటి' కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యువతతో నేరుగా మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 90వేల మంది నిరుద్యోగ యువత ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం వస్తే వర్క్‌షాపులు స్థాపించి నిరుద్యోగ యువతకు దశల వారీగా ఉపాధి కల్పిస్తామన్నారు. యువకులంతా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు పరిశీలకులు షేక్ మీరాసాహెబ్, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు ఆంధ్రు అనిల్, రొంగల సత్యనారాయణ, లంక సత్యనారాయణ, ఎలమాటి శ్రీనివాసరావు, యద్దనపూడి బ్రహ్మరాజు, పసుమర్తి రతీష్, జమ్ముల వీర వెంకట సతీష్, నిమ్మలపూడి ప్రసాద్, కండెపు వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయింపు

చాగల్లు : ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 2024- 25 విద్యా సంవత్సరంలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయిస్తారని ఎంఇఒ -1 వి.ఖాదర్‌బాబు, ఎంఇఒ-2 సిహెచ్.సుభాకర్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 25 వరకూ 1వ తరగతిలో ప్రవేశాలను నిర్వహిస్తారని తెలిపారు. అనాథపిల్లలు, హెచ్ఐవి బాధితులు, వికలాంగులకు 5 శాతం, ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 4 శాతం, బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి 6శాతం సీట్లు కేటాయిస్తారన్నారు. http://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నూతన వేతన ఒప్పందం కోసం పోరాటం

ప్రజాశక్తి -దేవరపల్లి

మెరుగైన వేతన ఒప్పందం కోసం ఐక్యంగా పోరాడుదామని దేవరపల్లి మండల లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. యూనియన్ సమావేశంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.మస్తాన్ మాట్లాడారు. క్వారీ పరిశ్రమలో లారీలపై పనిచేస్తున్న డ్రైవర్లకు, హెల్పర్లకు వేతన ఒప్పందం మార్చి 9తో ముగుస్తుందన్నారు. ఈ మేరకు నూతన వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు ఆకాష్ మాట్లాడుతూ కార్మిక కోరికలు అంగీకరించి వేతన ఒప్పందం జరపాలని లేనిపక్షంలో సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిహెచ్.ఏడుకొండలు, సిహెచ్. నాగరాజు, పోసి భాషా, సుబ్బారావు, సత్యనారాయణ, ఎం.రామకృష్ణ, పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

'రానున్నది వైసిపి ప్రభుత్వమే'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మళ్లీ రానున్నది వైసిపి ప్రభుత్వమేనని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని వడ్లూరులో రూ.26.80 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, శ్మశాన వాటిక ప్రహరీలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లూరు గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు కిలాడి ఆంజనేయులు తదితరులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాకప్పి పార్టీలోకి ఎంఎల్ఎ ఆహ్వానించి మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన పలువురు వైసిపిలో చేరుతున్నారనానరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘుమండ తేజశ్రీ, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జెసిఎస్ ఇన్‌ఛార్జి కటారి సిద్ధార్థరాజు, రఘుమండ శ్రీను, పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

తాళ్లపూడి : ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తహశీల్దార్ కార్యాలయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి రమాదేవి అన్నారు. సోమవారం వారు పెద్దేవం గ్రామంలోని జిఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న 30 మంది విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం నాగేంద్ర మాట్లాడారు. విద్యార్థులకు కాంపిటేటివ్ పుస్తకాలతో పాటు అనేక రకాల సేవలు అందించిన జోడాల దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. రమాదేవి తమ పాఠశాలలో లెక్కలు మాస్టారుగా పనిచేస్తూ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ జె.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

భూమి పూజలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమి పూజ చేశారు. ఆది ద్రావిడ సంక్షేమ శాఖ, ఎంఎల్ఎ నిధులు సుమారు రూ.1.55 కోట్ల వ్యయంతో త్యాగరాయ వీధి, బెజవాడ గార్డెన్స్, మెట్టకూరు ఆది ఆంధ్ర పేట, నవాజ్ గార్డెన్స్, రాజరాజేశ్వరి నగర్, వాసవి నగర్, చెల్లి గార్డెన్, ధరియాల తిప్ప గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మహిళలు తమ సమస్యలను ఎంఎల్ఏకి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, పిడబ్ల్యూడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ల నాగరాజు, చెల్లి గోపీనాథ్, ఆదినారాయణ, కాంట్రాక్టర్లు గాలి వీరభద్రరావు, బండారు సంతోష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో ఫ్లెక్సీలు తొలగించాలి

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో వివిధ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని ఎన్నికల అధికారి మునిస్వామి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో యానాం నియోజకవర్గంలో ఎన్నికల నియమావళి అమలులోకి రానున్నదని ఈ నేపథ్యంలో ప్రజలందరూ తమ తమ నివాసాలు, షాపులు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని లేనియెడల వాటిని ప్రభుత్వ సిబ్బంది తొలగించి దాని నిమిత్తం అయ్యే ఖర్చును సంబంధిత వ్యక్తుల నుంచి లేదా సంస్థల నుంచి వసూలు చేస్తామన్నారు. తొలగించిన సామాగ్రిని వారికి తిరిగి ఇవ్వడం జరగదన్నారు. ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నిర్వహించిన జాబ్ మేళాలో 60 మంది హాజరు కాగా 32 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ తెలిపారు. రాబోయే మూడు నెలల్లో మరిన్ని కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించుటకు ఆయా కంపెనీలు సమ్మతించాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఓరియంట్ ఎలక్ట్రానిక్స్, ప్రీమియర్ ఎనర్జి ప్రయివేట్ లిమిటెడ్, జిఆర్ అసోసియేట్స్, రుచిత అసోసియేట్, హైదరాబాద్ ఏజెన్సీలు పాల్గొన్నాయి.

ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం.
- డోర్ నెం.6-7-21/8, ఫస్ట్‌ఫ్లోర్, సాయికాంప్లెక్స్, వివేక జూ॥ కాలేజి ఎదురు, బాలాజీరోడ్డు, తుని - 533401. ఫోన్ : 9121068612

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1,578.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-80088 12798

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రి॥ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 46/2021 OS 2/2014

DHR : శ్రీ వంగా వెంకటరమణ, తండ్రి : పోచయ్య, హిందూ, వయస్సు 58 సం॥, వ్యాపారం, డి.నెం.6-10-7, నంగాలమ్మ గుడి వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

Vs

శ్రీ యిమ్మిడి పల్లంరాజు, తండ్రి : సత్యనారాయణ, వయస్సు 45 సం॥, హిందూ, పురుషుడు, వ్యాపారం, డి.నెం.4-4-12, తాడిమళ్ల, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

యీ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు EP షెడ్యూలు యుస్థిహారులు దాఖలా JDR స్థిరాస్తిని **ది.11-03-2024వ తేదీన ఉదయం గం॥10.30 ల నుండి** పై కోర్టు వారి యెదుట వేలం వేయుదురు గాన కావలసినవారు పాడుకొనవచ్చును. మిగిలిన వివరములు పై కోర్టు నాజరు గారి వద్ద గాని లేక DHR తరపు Advocate గారి వద్ద గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

East Godavari District, Nidadavole Sub Registry, Nidadavole Mandal, Tadimalla Grama Panchayati Area, Tadimalla Village, an extent of Ac.0.35 cents spread in R.S.No.275, an extent of Ac.0.33 cents spread in R.S.No.276, extent of Ac.0.32 cents spread in R.S.No.278, Total comes an extent of Ac.1.00 cents. **Bounded by : East :** Land of Nijampudi Srinivas, **South :** Land of Rantu Surayya, **West :** Puntha, **North :** Land of Nijampudi Srinivas.

DHR Value : Rs.8,00,000.00
Amina Value : Rs.10,00,000.00
వేలం తేదీ : 11-03-2024

P.Venkanna Babu, B.Com, B.L., Advocate,
Nidadavole, E.G.Dist., Cell : 93476 26143

పెద్దాపురం పురపాలక సంఘం
ఇంజినీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఒ.సి. నెం. 108/2022-E1, తేది.04-03-2024

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో 1 పనిని, MP-Lads నిధులతో 2 పనులు, సాధారణ నిధులతో 12 పనులను మొత్తం రూ. 41,59,400/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్) : ది.02-03-2024 తేదీ సాయంత్రం 10.00 గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేది : ది.06-03-2024 తేదీ ఉదయం 11.30 గం॥ల వరకు

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062

సం/- **కమిషనరు**
పెద్దాపురం పురపాలక సంఘం

గ్రామపంచాయతీ కార్యాలయం, మలికిపురం
టెండరు ప్రకటన

రి.క. నెం.8/2024 తేది.04-03-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, మలికిపురం గ్రామపంచాయతీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 20-03-2024 సం॥రం తేదీ బుధవారం మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

వ.నెం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	పబ్లిక్ హెల్త్ సామాగ్రి	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
2	స్టేషనరీ	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
3	బుక్స్ & ఫారమ్స్	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
4	వీధి లైట్లు రిపేరియర్	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
5	ఆర్.డబ్ల్యూ.యస్. పైపులైను విడిభాగములు	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **గెడ్డం రాజ్యలక్ష్మి**
సర్పంచ్, గ్రామపంచాయితీ, మలికిపురం

సం/- **బి.హరి,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, మలికిపురం

వేలం ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం. 86 / 2018
ఓ.ఎస్.నెం.169 / 2012

డి. హెచ్ఆర్: ఆచంట వసంత రాయుడు
జే.డిఆర్.: కంచుమర్తి వీరబాబు

జే.డిఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.21-03-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లగాయతు వేలం వేయబడును. కావున పాడదలచిన వారు వేలం షరతులు పై కోర్టులో గాని, డిక్రి హోల్డర్ తరపు అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలుసుకుని వేలం పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా - సామర్లకోట సబు రిజిస్ట్రి - పెద్దాపురం మండలం - చినబ్రహ్మదేవం గ్రామ పంచాయతి - చినబ్రహ్మదేవం గ్రామం - స.నెం. 126 - దగ్గర డోరు నెం.3-2 - పాత రామాలయం వీధి - 60 చ॥గ॥ ఖాళీ స్థలంకు హద్దులు:

తూర్పు: అ.10 లు కంచుమర్తి వీరబాబు గారి మిగిలిన స్థలం. **దక్షిణం:** అ.54 లు కంచుమర్తి సుబ్రహ్మణ్యం గారి ఖాళీ స్థలం కొంత మేర మరియు కంచుమర్తి శివ గారి ఖాళీ స్థలం కొంత. **పడమర:** అ.10 లు ఆచంట వసంతరాయుడు గారి ఖాళీ స్థలం. **ఉత్తరం:** అ.54 లు ఆచంట వసంతరాయుడు గారి ఖాళీ స్థలం కొంత మేర మరియు కంచుమర్తి వీరబాబు గారి ఖాళీ స్థలం కొంత మేర.

డి. హెచ్ఆర్. విలువ : రూ.50,000/-
జే.డిఆర్. విలువ : ఇవ్వలేదు
ఎఫ్.ఏ. విలువ .: రూ.1,00,000

దేవేంద్ర కుమార్ (జైన్)
డిక్రి హోల్డర్ తరపు అడ్వకేట్,
పెద్దాపురం, సెల్:9848481071